సారంగాపూర్: ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న గ్రామ పంచాయతీ కార్మికులు

వెల్గటూర్: ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న గ్రామ పంచాయతీ కార్మికులు

హామీలను అమలు చేయాలి

- ఎంపీడీవో కార్యాలయాల ఎదుట గ్రామ పంచాయతీ కార్మికుల నిరసన

కొడిమ్యాల: సమ్మెలో పాల్గొన్న గ్రామ పంచాయతీ కార్మికులు

సారంగాపూర్/కొడిమ్యాల/వెల్గటూర్, డిసెంబర్ 27: ఎన్నికల సమయంలో గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని సీఐటీయూ మండలాధ్యక్షుడు, జిల్లా కార్యదర్శి పులి మల్లేశం డిమాండ్ చేశారు. సారంగాపూర్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు శుక్రవారం చేపట్టిన రెండు రోజుల టోకెన్ సమ్మెను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పులి మల్లేశం మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. అంతకుముందు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు గంగారాం, గంగ లచ్చన్న, లక్ష్మీరాజం, నిర్మల, లక్ష్మి, సుందర్, లచ్చయ్య, పోచయ్య, పోచమ్మ, సిబ్బంది పాల్గొన్నారు. కొడిమ్యాల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో చేపట్టిన సమ్మెలో గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, కార్మికులు సత్తయ్య, దేవయ్య, రేఖ, నవీన, నర్సవ్వ పాల్గొన్నారు. వెల్గటూర్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెలో గ్రామ పంచాయతీ కార్మికులు మ్యాకల పోచయ్య, గంగయ్య, సత్తయ్య, లింగయ్య, భూమయ్య, లచ్చయ్య, అంజి, లింగయ్య, సతీశ్, మల్లేశ్ పాల్గొన్నారు.

మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళి



కథలాపూర్: మన్మోహన్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విప్ ఆది శ్రీనివాస్, నాయకులు

జగిత్యాల/మెట్‌పల్లి/ధర్మపురి/పెగడపల్లి/కొడిమ్యాల/కోరుట్ల/మెట్‌పల్లి రూరల్/ మేడిపల్లి డిసెంబర్ 27: మాజీ ప్రధాని, ఆర్థిక వేత్త మన్మోహన్‌సింగ్ మృతికి జిల్లావ్యాప్తంగా వివిధ వర్గాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘన నివాళులర్పించారు. కాగా, మెట్‌పల్లి పట్టణంలోని శాస్త్రీచౌక్ వద్ద మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే, బార్ అసోసియేషన్ సభ్యులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు లింగం, మాజీ సర్పంచ్ నర్సాగౌడ్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. ధర్మపురి పట్టణంలోని నంది చౌక్ వద్ద మన్మోహన్ సింగ్ చిత్రపటానికి విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దినేశ్, రవీందర్, లక్ష్మణ్, రాజేశ్ పాల్గొన్నారు. పెగడపల్లిలోని కాంగ్రెస్ కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నాయకులు రాములు గౌడ్, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, లక్ష్మీనారాయణ, రాజు, శ్రీనివాస్, విజయ భాస్కర్, ప్రశాంత్, తిరుపతి, స్వామి, రవి నాయక్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. కొడిమ్యాలలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు నారాయణగౌడ్, మహిపాల్‌రెడ్డి, ప్రసాద్, మల్లికార్జున్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, స్వామి, రమేశ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోరుట్లలో మన్మోహన్ సింగ్ మృతికి నాయకులు కృష్ణారావు, గంగాధర్, రాజం, సత్యనారాయణ, నయీమ్, నర్సయ్య, అనిల్, ప్రభాకర్, నాగభూషణం సంతాపం తెలిపారు. కథలాపూర్‌లో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి విప్ ఆది శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నాగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, డైరెక్టర్ చౌదరి, నాయకులు పాల్గొన్నారు. మెట్‌పల్లి మండలం వేంపేట గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి మెట్‌పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, కార్యదర్శి అశోక్‌గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ శేఖర్‌గౌడ్, ముత్తయ్యరెడ్డి, ముత్యాలు, గణేశ్, ధర్మరాజు, రామస్వామి, రాజేందర్, భూమాచారి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మేడిపల్లి, భీమారంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు రమేశ్‌రెడ్డి, నరేశ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వినోద్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగిత్యాలలోని క్యాంపు కార్యాలయంలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి, కౌన్సిలర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ నాగభూషణం, రాయికల్ మున్సిపల్ చైర్మన్ హనుమాండ్లు, కౌన్సిలర్లు లత-శంకర్, శ్రీలత-రామ్మోహన్ రావు, లావణ్య-ప్రవీణ్, పద్మ-శేఖర్, లత, పద్మావతి, నవీన్ పాల్గొన్నారు. జగిత్యాలలోని ఇందిరా భవన్‌లో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All

PLOT FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. J S అకాడమి (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112
NT-337306

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

మన్మోహన్ సింగ్ మృతి తీరని లోటు

జగిత్యాల, డిసెంబర్ 27: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్థిక మంత్రిగా, దేశ ప్రధానిగా ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.

పీహెచ్‌సీని సందర్శించిన డీఎంహెచ్‌వో

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో ప్రమోద్‌కుమార్

మేడిపల్లి, డిసెంబర్ 27: మేడిపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రమోద్‌కుమార్ సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. గ్రామాల్లో ప్రజల ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రమ, పీహెచ్‌సీ డాక్టర్ శ్రీనివాస్, డీపీవో రవీందర్, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

మేడిపల్లి, డిసెంబర్ 27: మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో శుక్రవారం భగవాన్ శ్రీసత్యసాయి బాబా సభ్యులు పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ వడ్లగట్ట గణేశం, సభ్యులు రత్నాకర్, చారి, జగదీశ్వర్, వెంకటేశ్, జనార్దన్, గంగమ్మ, గిరిజ, మల్లమ్మ, త్రివేణి, హరిత, స్వాతి, సుమలత పాల్గొన్నారు.

వెంకట్రావుపేటలో పశువుల కొట్టం దగ్ధం

మేడిపల్లి, డిసెంబర్ 27: భీమారం మండలం వెంకట్రావుపేటలో మైదం నర్సయ్యకు చెందిన పశువుల కొట్టం శుక్రవారం ప్రమాదవశాత్తు నిప్పంటుకొని దగ్ధమైంది. మంటలు ఎగిసిపడుతుండడంతో గమనించిన స్థానికులు అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. జీపీ ట్యాంకర్, వ్యవసాయ పంపు సెట్ల ద్వారా నీళ్లతో మంటలను ఆర్పివేశారు. ఇంతలో ఫైరింజన్ వచ్చి పూర్తిగా మంటలను ఆర్పేశారు. వరి గడ్డి, టేకు, తదితర కట్టెలు కాలిపోగా, సుమారు రూ. 2 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు.

పాఠశాలకు జిరాక్స్ మిషన్, ప్రింటర్ వితరణ

కథలాపూర్, డిసెంబర్ 27: కథలాపూర్ మండలం కలికోటలోని ప్రభుత్వ పాఠశాలకు గ్రామానికి చెందిన తరి రాకేశ్ జిరాక్స్ మిషన్, ప్రింటర్ శుక్రవారం అందించారు. రాకేశ్‌ను ఉపాధ్యాయులు, నాయకులు గంగారెడ్డి, రాధాకృష్ణ అభినందించారు.

ఉద్యమ నేతకు సన్మానం

చిగురుమామిడి, డిసెంబర్ 27: తెలంగాణ ఉద్యమంలో విశేష కృషి చేసిన చిగురుమామిడి మండలం బొమ్మనపల్లికి చెందిన గంప సంపత్ కుమార్‌ను హుస్నాబాద్‌లో ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. సీపీఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సర్దార్ రవీందర్ సింగ్ శాలువాతో సత్కరించి మెమోంటో అందజేశారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

మెట్‌పల్లి రూరల్, డిసెంబర్ 27: గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు చేసిన తాజా మాజీ సర్పంచులకు ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు ఆకుల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మెట్‌పల్లి ఖాదీ భండార్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి, వినూత్న నిరసన తెలిపారు. అప్పులు తీసుకొచ్చి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టామని, తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లుల చెల్లింపులో జాప్యంతో అప్పులు ఇచ్చిన వారి నుంచి వేధింపులకు గురవుతున్నామని, దీంతో తమ కుటుంబాలు చిన్నాభిన్నమయ్యే దుస్థితి నెలకొందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పీసు తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచుల భర్తలు ఆరెళ్ల రాజాగౌడ్, చౌట్‌పల్లి అంజయ్య, బద్దం రాజేశ్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

మహాసభలో పాల్గొన్న కార్మికులు

జగిత్యాల, డిసెంబర్ 27: రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలో మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా మొదటి మహాసభ నిర్వహించారు. మహాసభకు మున్సిపల్ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కే రవిచంద్రన్, కార్యదర్శి జైపాల్ రెడ్డి హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ కృషి చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ కార్మికులకు వేతనం రూ.26 వేలు చెల్లించాలన్నారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాధ్యక్షులుగా సుతారి రాములు, వెన్నె మహేశ్, జిల్లా అధ్యక్షుడిగా బర్ల లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాలె అజయ్, జనరల్ సెక్రటరీగా ఎండీ ఉస్మాన్, వైస్ ప్రెసిడెంట్లుగా సతీశ్, సుమన్, నవీన్, సెక్రటరీగా వెంకట్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా నవీన్, ఎల్ శ్రీకాంత్, రాజ్ కుమార్, మధురమ్మ, ట్రెజరర్‌గా ఈ గంగాధర్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు ఎండీ ముక్రం, రామిల్ల రాంబాబు, మున్సిపల్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఇద్దరి మృతి

ధర్మపురి రూరల్, డిసెంబర్ 27: ధర్మపురి మండలం తుమ్మెనాల గ్రామానికి చెందిన సమ్మెట పోశయ్య(75) చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఎస్ఐ ఉదయ్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పోశయ్య ఈనెల 22న తన ఇంటి నుంచి మరో గదిలోకి కరెంటు తీగ వేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం కరీంనగర్‌లోని దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి వరంగల్‌లోని ఎంజీంకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పేర్కొన్నారు. పోశయ్య కుమారుడు మల్లేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మెట్‌పల్లి రూరల్, డిసెంబర్ 27: రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై చికిత్స పొందుతున్న కొండ్రికర్ల గ్రామానికి చెందిన సంగ సురేశ్(38) చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి కథనం ప్రకారం.. ఈనెల 24న సంగ సురేశ్ జగ్గసాగర్ నుంచి మెట్‌పల్లికి కారులో వెళ్తుండగా, వెల్లుల్ల గ్రామ శివారులోని కేటీఆర్ కాలనీ వద్ద ఓ ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో సురేశ్ ఛాతీలో బలమైన గాయాలు కాగా, కుటుంబ సభ్యులు నిజామాబాద్ దవాఖానలో చేర్పించారు. చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు. పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు సీఐ తెలిపారు. కాగా, మృతుడికి భార్య జ్యోతి, కూతురు ఉన్నారు. జ్యోతి ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు.

కంటి వైద్య శిబిరానికి స్పందన

మెట్‌పల్లి రూరల్, డిసెంబర్ 27: మండలంలోని వేంపేట గ్రామంలో మెట్‌పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో సుమారు 300 మంది వృద్ధులు, మహిళలు, పురుషులకు రేకుర్తి కంటి దవాఖాన వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఇందులో 40 మందికి శస్త్ర చికిత్స అవసరం కాగా, ప్రత్యేక బస్సులో రేకుర్తి కంటి దవాఖానకు పంపించారు. క్లబ్ అధ్యక్షుడు ఇల్లెందుల శ్రీనివాస్, కార్యదర్శి గుండ రాకేశ్, కోశాధికారి నాంపల్లి వేణుగోపాల్, సభ్యులు గడ్డం శంకర్‌రెడ్డి, శ్రీనివాస్ రావు, ఆల్‌రౌండర్ గంగాధర్, అల్లూరి మహేందర్ రెడ్డి, రాఘవుల శేఖర్, ఏలేటి ముత్తయ్యరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహిళకు కంటి పరీక్ష చేస్తున్న వైద్యుడు

దేవరాజం ఆచూకీ కనిపెట్టాలని ఎంబసీకి లేఖ

మేడిపల్లి, డిసెంబర్ 27: సౌదీలో మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామానికి చెందిన మందుల దేవరాజం ఆచూకీ కనిపెట్టాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎంబసీకి లేఖ రాశారు. వివరాల్లోకి వెళ్తే... వల్లంపల్లి గ్రామానికి చెందిన మందుల దేవరాజంకు భార్య లక్ష్మి, కుమారుడు మల్లికార్జున, కూతురు మహాన్విక ఉన్నారు. దేవరాజం మూడు నెలల క్రితం సౌదీలోని బల్దియాలో పని చేయుటకు ఏజెంట్ ద్వారా వెళ్లాడు. బల్దియాలో పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. రోజు ఇంటికి ఫోన్ చేస్తూ కుటుంబసభ్యులతో మాట్లాడే వాడు. నెల రోజులుగా ఫోన్ చేయకపోవడంతో కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నారు. సౌదీలో ఉన్న దేవరాజం మిత్రులు ఇంటికి ఫోన్ చేసి రోడ్డుపై బల్దియా పని చేస్తుండగా సౌదీ పోలీసులు తీసుకెళ్లారని, జైలులో ఉన్నాడని కుటుంబసభ్యులకు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు విప్ ఆది శ్రీనివాస్‌ను సంప్రదించారు. స్పందించిన విప్ ఇండియన్ ఎంబసీ, సౌదీ అరేబియా దేశానికి లేఖ రాసి, దేవరాజం ఆచూకీ కనుగొనాలని అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు.

దివ్యాంగుల జాబ్ మేళాకు స్పందన

కలెక్టరేట్, డిసెంబర్ 27 : కరీంనగర్ జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన దివ్యాంగుల జాబ్‌మేళాకు అనూహ్య స్పందన లభించింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 348 మంది దివ్యాంగులు మేళాలో పాల్గొనగా, 102 మంది వివిధ రకాల ఉద్యోగాలకు ఎంపికయ్యారు. మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ, యూత్ ఫర్ జాబ్స్ స్వచ్ఛంద సంస్థల సంయుక్తాధ్వర్యంలో నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో కార్యక్రమం నిర్వహించగా, 17 కంపెనీల ప్రతినిధులు పాల్గొని, తమ సంస్థల్లో అవసరమైన విధులు నిర్వర్తించేందుకు అర్హులను గుర్తించి, ఎంపిక చేసుకున్నారు. కాగా, కలెక్టర్ పమేలా సత్పతి జాబ్‌మేళాను సందర్శించి, మేళాకు హాజరైన కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి, ఉద్యోగాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులను ఎంపిక చేసుకునే విధానాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ అజయ్‌యాదవ్, జిల్లా సంక్షేమాధికారి సబిత, యూత్‌ఫర్ జాబ్స్ కోఆర్డినేటర్లు మధుసూదన్, సాహిద్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా ఉపాధి కల్పనాధికారి తిరుపతిరావు, వారధి మెంబర్ సెక్రటరీ ఆంజనేయులు, సీడీపీవోలు కస్తూరి, సుగుణ, శ్రీమతి, ఎఫ్ఆర్‌వో రఫీ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ రాష్ట్రస్థాయి జూడో పోటీలు ప్రారంభం

కొత్తపల్లి, డిసెంబర్ 27: చీఫ్ మినిస్టర్స్ కప్-2024 రాష్ట్రస్థాయి జూడో చాంపియన్ షిప్ పోటీలు శుక్రవారం కరీంనగర్‌లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో ప్రారంభమయ్యాయి. ముందుగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా 30 జిల్లాల నుంచి 330 మంది క్రీడాకారులు, 100 మంది కోచ్, మేనేజర్, రెఫరీలు హాజరయ్యారు. పోటీలకు హాజరైన క్రీడాకారుల ఆయా వెయిట్ కేటగిరీలకు సంబంధించి సర్టిఫికెట్లను సంబంధిత అధికారులు పరిశీలించారు. తొలి రోజు బాలుర విభాగంలో 35, 40, 60, 66 కేజీల్లోపు, బాలికల విభాగంలో 40, 44, 63, 70 కేజీల్లోపు కేటగిరీల్లో పోటీలు జరిగాయి. అంతకుముందు ఈ పోటీలను రాష్ట్ర జూడో సంఘం ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఒలింపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి జనార్దన్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో జూడో క్రీడకు కేరాఫ్ అడ్రస్‌గా కరీంనగర్ జిల్లా నిలుస్తున్నదన్నారు. జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, మూడు రోజుల పాటు జరిగే ఈ క్రీడలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఒలింపిక్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్మల రమేశ్ రెడ్డి, సెపక్ తక్రా, వెంకట్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గంప వెంకట్, జిమ్నాస్టిక్స్ సంఘాల అధ్యక్షులు కన్న కృష్ణ, డీ నిరంజనాచారి, కబడ్డీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సీహెచ్ సంపత్ రావు, భారత జూడో సంఘం కోశాధికారి కైలాసం యాదవ్, జిల్లా పెటా కార్యదర్శి ఎండీ యూనిస్ పాషా, టోర్నమెంట్ ఇన్‌చార్జి ఎన్ రాజు, తెలంగాణ ఒలింపిక్ సంఘం సభ్యుడు సిలివేరి మహేందర్, వివిధ జిల్లాల జూడో సంఘం అధ్యక్ష కార్యదర్శులు, రెఫరీలు, కోచ్‌లు, మేనేజర్లు ఎంఏ అజీజ్, టీ సత్యనారాయణ, నాగరాజు, సంతోష్, కిరణ్, సాయిరాం, శ్యామ్, ఎల్వీరమణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపైనే చెత్త

కొత్తబస్టాండ్ సమీపంలో రోడ్డుపై వేసిన చెత్త

కోరుట్ల రూరల్, డిసెంబర్ 27 : పట్టణంలోని పలువురు వ్యాపారులు దుకాణాల్లోని చెత్తాచెదారాన్ని రోడ్లపై వేస్తున్నారు. దీంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి దుకాణాల్లోని చెత్తాచెదారం రోడ్లపై వేయకుండా చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

29న స్పోర్ట్స్ మీట్

వీణవంక, డిసెంబర్ 27: మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో ఈ నెల 29న నెహ్రూ యువకేంద్రం బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నట్లు యూత్ అధ్యక్షుడు కర్రె నాని పేర్కొన్నారు. ఇందులో భాగంగా మల్లారెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కబడ్డీ, వాలీబాల్, రన్నింగ్, షటిల్ పోటీలు జరుగుతాయని తెలిపారు. వాలీబాల్, కబడ్డీ పోటీలో విజేతలకు రూ.4 వేల క్రీడా సామగ్రిని, రన్నరప్‌కు ట్రోఫీ, మెడల్స్ అందిస్తామని పేర్కొన్నారు. గెలుపొందిన వారి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని, ఆసక్తిగల యువజన సంఘాలు, క్రీడాకారులు 9989139012, 8374356349, 8179064485 నంబర్లలో సంప్రదించాలని యూత్ అధ్యక్షుడు కర్రె నాని కోరారు.

పోలీసుల తనిఖీలు

జమ్మికుంట, డిసెంబర్ 27: హుజూరాబాద్ ఏసీపీ సీహెచ్ శ్రీనివాస్‌జీ ఆధ్వర్యంలో పట్టణ సీఐ వరంగంటి రవి, సిబ్బంది స్థానిక రైల్వే స్టేషన్, బస్టాండ్, పాన్ షాపులు, రోడ్లు, తదితర ఏరియాల్లో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. అనుమానాస్పద వ్యక్తులను ప్రశ్నించారు. అనంతరం బస్టాండ్‌లో ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని, అందుకు పోలీసులకు సహకరించాలని కోరారు. షాపుల్లో నిషేధిత గుట్కా, మసాలా ప్యాకెట్లు క్రయ, విక్రయాలు చేయకూడదని హెచ్చరించారు. రాబోయే కొత్త సంవత్సరం వేడుకలు ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని, రోడ్లపైకి వచ్చి ఇష్టానుసారంగా వ్యవహరించకూడదని తెలిపారు. ఇక్కడ వీణవంక ఎస్ఐ తిరుపతి, సిబ్బంది ఉన్నారు.

అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న అంబేద్కర్ యూత్ సభ్యులు

మల్లాపూర్, డిసెంబర్ 27: సంగెం-శ్రీరాంపూర్ గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఇక్కడ నాయకులు దినేశ్, అన్వేష్, రాజేందర్, మహేశ్, విజయ్, నరేందర్, అభిలాష్, మహేందర్ పాల్గొన్నారు.

ముత్యంపేటలో చెరుకు లారీ బోల్తా

మల్లాపూర్, డిసెంబర్ 27: ముత్యంపేట గ్రామ శివారులో మూలమలుపు వద్ద శుక్రవారం వేకువజామున ప్రమాదవశాత్తు చెరుకు లోడ్‌తో వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో లారీలో ఉన్న చెరుకు పూర్తిగా కింద పడినప్పటికీ, ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు.

మండపం నిర్మాణం

పెగడపల్లి, డిసెంబర్ 27: పెగడపల్లిలోని రాజరాజేశ్వరస్వామి ఆలయం ఎదుట ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మండపం నిర్మించారు. గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎస్ఐ మూల వెంకటరెడ్డి-రుక్మిణి దంపతులు రూ.6.50 లక్షల విరాళం అందించగా, ఆలయం ఎదుట నూతన మండపం నిర్మించినట్లు ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వొరుగల శ్రీనివాస్‌యాదవ్, గొల్లపల్లి రాంచంద్రం పేర్కొన్నారు. అలాగే, ఆలయం ఎదుట రూ.50 లక్షలతో నిర్మిస్తున్న గాలి గోపురం